
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 177 | ఆదివారం 1 నవంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

ప్రశాంతంగా పోలింగ్..
ఫిర్యాదులపై తక్షణ చర్యలు

ఫిర్యాదులపై విచారణ.. ఆధారాలుంటే ఎఫ్ఐఆర్‌లు నమోదు

కలెక్టర్లతో సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ



(అంకుశం, అమరావతి, నవంబర్ 1):

రాష్ట్రంలో ఆదివారం జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మెజారిటీ ప్రాంతాల్లో ప్రశాంతంగా జరిగిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యాలయంలో కార్యదర్శి డాక్టర్ ఏ. మల్లిఖార్జున, ఐజీ రాజకుమారి లతో కలిసి ఆదివారం నిర్వహించిన -

మిగతా2లో

రాష్ట్రానికి పొంచి ఉన్న మరో
తుఫాను ముప్పు

తుఫాను ప్రభావంపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

సహాయక చర్యలకు సన్నద్ధం కావాలని అధికార యంత్రాంగానికి ఆదేశం

(అంకుశం, బెంగళూరు, నవంబర్ 1):

రాష్ట్రానికి మరో తుఫాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధతతో పనిచేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. రాష్ట్రంపై తుఫాను ప్రభావం, వర్షాలు, గాలుల తీవ్రత, జలాశయాల నిర్వహణ అంశాలతో పాటు వివిధ శాఖలు చేపట్టాల్సిన ముందస్తు కార్యాచరణపై సమీక్షించారు. తుఫాను సహాయక చర్యలపై అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. తుఫాను ముప్పు నెలకొనడంతో సోమవారం నాటి తన ఢిల్లీ పర్యటనను కూడా రద్దు చేసుకున్నట్టు సీఎం తెలిపారు. ప్రస్తుత వాయుగుండం మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా, అనంతరం తుఫానుగా మారే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నవంబర్ 2 నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉందని, నవంబర్ 3వ తేదీ ఉదయం బాపట్ల సమీపంలో తీవ్ర తుఫానుగా తీరం దాటొచ్చని తెలిపారు. తీరం దాటే సమయంలో గంటకు 100--110 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని

- మిగతా2లో



పులివెందులలో
రోడ్డెక్కిన వైయస్ జగన్



పోలింగ్ బూత్‌ల నుంచి వైసీపీ ఏజెంట్ల గెంటివేత

80 బూత్‌లలో కేవలం 10 చోట్ల మాత్రమే వైసీపీ ఏజెంట్లు

రేపు అదే కొనసాగింపు. భవిష్యత్తులో ఎన్నికలు ఉండవు

పులివెందులలో రీపోలింగ్ జరపాలి

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ డిమాండ్

(అంకుశం, న్యూస్ కడప, నవంబర్ 1):

రాయలసీమలో ఎన్నికలు రణ రంగాన్ని తలపించాయి అనంతపురం కర్నూలు చిత్తూరు జిల్లాలో దౌర్జన్యాలు దాడులు పాల్పడ్డారుకడప జిల్లా పులివెందులలో ఉదయం నుంచే పెద్ద ఎత్తున అధికార పార్టీ నేతలు దాడులకు పాల్పడంతో వైఎస్ జగన్ నేరుగా రంగం లోకి దిగారు వైయస్ జగన్ గతానికి భిన్నంగా పులివెందులలో రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు వైయస్ జగన్ రోడ్డెక్కి ధర్నా చేయడంతో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నాయిమున్సిపల్ ఎన్నికల సందర్భంగా పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. పులివెందులలో బరి తెగించిన టీడీపీ తెల్లవారుజాము నుంచే పోలింగ్ బూత్‌లు స్వాధీనం చేసుకుందని, పట్టణంలో మొత్తం 80 బూత్‌లో ఉంటే, ఏకంగా 70 బూత్‌ల నుంచి వైయస్సార్‌సీపీ ఏజెంట్లను తరిమేశారని ఆయన వెల్లడించారు. వారందరినీ స్వయంగా మీడియాకు చూపిన ఆయన, ఆ తర్వాత ఆర్ఓ వద్దకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. పులివెందులలో ఇన్ని అరాచకాలు జరుగుతున్నాయి కాబట్టి, ఇక్కడ రీపోలింగ్ జరపాలని డిమాండ్

- మిగతా2లో

సీమలో కూటమి నేతల దూకుడు..
ఆందోళనలో వైసీపీ నాయకులు



పులివెందులలో ఇరువర్గాలు దాడులు, ప్రతిదాడులు

రాష్ట్ర వ్యాప్తంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్

3న కౌంటింగ్

నవంబర్ 8న శ్రీవారి ఆలయంలో
దీపావళి ఆస్థానం

అంకుశం న్యూస్ తిరుమల నవంబర్ 1

తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా నవంబర్ 8వ తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి నాడు ఉదయం 7 నుండి 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి

- మిగతా2లో



మీ బిడ్డలా భావించండి..
మెరుగైన వైద్యం అందించండి

డాక్టర్లను కోరిన మంత్రి లోకేష్ .. 48 గంటలు కీలకం

రాప్తాడు హైస్కూల్ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ బాలిక ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ల వెల్లడి

(అంకుశం, బెంగళూరు, నవంబర్ 1):

మీ బిడ్డలా భావించి బాలికకు మెరుగైన వైద్యం అందించండని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ డాక్టర్లకు విజ్ఞప్తి చేశారు. రాప్తాడు హైస్కూల్ ఘటనలో తీవ్రంగా గాయపడగా మెరుగైన చికిత్స కోసం బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. బాలిక ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు మంత్రితో పాటు ఎమ్మెల్యేలు పరిటాల సునీత, బండారు శ్రావణి, మహిళా కమిషన్ ఛైర్మన్ రాయపాటి శైలజ, విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా ఆదివారం బెంగుళూరు వెళ్లారు. ఈ సందర్భంగా బాధిత బాలిక తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. వచ్చే 48 గంటల పాటు కీలకమని మణిపాల్ ఆసుపత్రి వైద్యులు మంత్రి లోకేష్‌కు వివరించారు. విద్యార్థిని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.







పులివెందులలో రోడ్డెక్కిన వైయస్ జగన్









-మొదటిపేజీ తరువాయి

చేశారు. పులివెందులలో తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం గుండాలు దగ్గరుండి ఏజెంట్లను పోలింగ్ బూత్‌ల నుంచి లాగి బయటకు పంపేశారు. ఎక్కడా మా పార్టీ ఏజెంట్లను బూత్‌ల్లోకి పంపించే కార్యక్రమం జరగలేదు. పోలీసులు దగ్గరుండి, తెలుగుదేశం వారికి సహకరిస్తున్నారు. అసలు ఇది ప్రజాస్వామ్యమేనా? మనం ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉన్నామా? అన్న సందేహం కలుగుతోంది. పులివెందులలో ఇన్ని జరుగుతున్నా కనీసం అడిగే నాథుడు లేడు.

ఎస్పీకి ఫోన్ చేశాం. కలెక్టర్‌కు ఫోన్ చేశాం. కానీ ఏ మాత్రం ప్రయోజనం లేదు. పొద్దున నుంచి పులివెందులలో జరిగిన ఘటనల క్రమం చూస్తే.. తెల్లవారుజామున 4 గంటల నుంచే తెలుగుదేశం పార్టీ వాళ్ళు బూత్‌లు ఆక్రమించారు. అలా పోలింగ్ కేంద్రాలు ఆక్రమించి, ఓటర్లను భయభ్రాంతులను గురి చేస్తున్నారు. మా పార్టీ ఛైర్‌పర్సన్ అభ్యర్థి ప్రమీలమ్మపై దాడి చేశారు. పోలింగ్ ఏజెంట్ సునంద చెయ్యి విరగ్గొట్టారు. ఓటు వేయడానికి వచ్చిన ప్రజలను పోలింగ్ కేంద్రాల వద్దే అడ్డుకున్నారు. మహిళలను బెదిరించారు. ఓటర్ స్లిప్‌లను బలవంతంగా లాక్కొని వెనక్కి పంపించారు. అలా పోలింగ్ బూతులను ఆక్రమించి దొంగ ఓట్లు వేస్తున్నారు. అసలు ఓటర్ వచ్చే సరికే, దొంగ ఓట్లు వేస్తున్నారు. మరోవైపు పోలీసులు టీడీపీ కార్యకర్తలకు సహకరిస్తూ, వైయస్సార్‌సీపీ పోలింగ్ ఏజెంట్లను అడ్డుకుంటున్నారు. పలు చోట్ల లాఠీఛార్జ్ చేశారు. మా పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని బలవంతంగా పోలీసులు జీప్‌లోకి ఎక్కించుకొని పోయారు. నిజంగా నేను చంద్రబాబునాయుడుని అడుగుతా ఉన్నాను. 'సిగ్గుండాలయ్యా నీకు చంద్రబాబునాయుడు'. ఇదే ఎస్పీని కూడా అడుగుతున్నాను. టీడీపీకి సహకరిస్తున్న కలెక్టర్లు, ఎస్పీలను అడుగుతున్నాను. ఇప్పుడు మీరు సెట్ చేస్తున్న ఒక తప్పుడు సంప్రదాయం, రేపు పొద్దున రాబోయే రోజుల్లో ఎలా ఉండబోతుంది?. భావితరానికి మీరు పంపిస్తున్న మెసేజ్ ఏమిటి?.

రేపు పొద్దున ఇంకా ఎన్నికలు అనేవి ఆంధ్ర రాష్ట్రంలో జరగవు. ఈ మాదిరిగా కక్షలు, కార్పణ్యాలతో, ఇలా ఎలక్షన్లు నిర్వహిస్తే రేపు పొద్దున ఇంకొక పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు, మీరు గతంలో ఇదే మాదిరిగా చేస్తే తప్పు లేనప్పుడు, మేము చేస్తే తప్పు ఏముంది అని.. కార్యకర్తలు కూడా తిరగబడతారు. అలా ఇప్పుడు మీరు ఒక తప్పుడు సంప్రదాయం మొదలు పెడుతున్నారు.

నా ఛాపర్ ప్రయాణంపైనా కుట్ర చేశారు:

బెంగళూరు నుంచి ఛాపర్‌లో నేను బయలుదేరాను. ఇక్కడికి రావడానికి నిన్న అనుమతి కూడా ఇచ్చారు. కానీ, నా ఛాపర్ ప్రయాణం మధ్యలో ఉండగా, పులివెందులలో ఛాపర్ ల్యాండింగ్‌కు అనుమతి నిరాకరించారు. పులివెందులలో జగన్ ఛాపర్ ల్యాండ్ కావొద్దు. 3 గం. తర్వాతే నేను ఇక్కడికి రావాలని అన్నారు. అలా అంటూ, నిన్న ఇచ్చిన పర్మిషన్ రద్దు చేసినట్లు ప్రకటించారు. దీంతో విషయాన్ని నేరుగా పౌర విమానయాన శాఖకు చెప్పడం జరిగింది. దాంతో వారు అధికారుల నిర్ణయాన్ని తీవ్రంగా తప్పు బట్టారు. ఛాపర్ ల్యాండింగ్‌కు నిన్న పర్మిషన్ ఇచ్చి, హఠాత్తుగా ఈరోజు దాన్ని రద్దు చేయడాన్ని ఆ శాఖ అధికారులు తప్పు బట్టారు. అంతే కాకుండా ఛాపర్ మార్గమధ్యలో ఉన్నప్పుడు ఇలా ల్యాండింగ్ పర్మిషన్ రద్దు చేయడం సరికాదని వారు తేల్చి చెప్పడంతో, ఎట్టకేలకు ఇక్కడ ఛాపర్ ల్యాండింగ్‌కు ఒప్పుకున్నారు. అంటే ఏ స్థాయిలో కుట్ర జరుగుతోంది అన్న విషయం అర్థం చేసుకోవచ్చని జగన్ అన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ఝాన్సీ లక్ష్మీబాయి పాఠశాలలో ఓటు వేసిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

మంత్రి సత్యకుమార్ తో కలిసి పోలింగ్ సరళిని పరిశీలించిన దగ్గుపాటి

2021లో లాగా ఎన్నికల్లో ఎక్కడా దౌర్జన్యాలు లేవన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అంకుశం న్యూస్,అనంతపురం,నవంబర్:01: అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.నగరంలోని 43వ డివిజన్ పరిధిలో ఉన్న ఝాన్సీ లక్ష్మీబాయి పాఠశాల రెండవ పోలింగ్ బూత్ లో ఎమ్మెల్యే దగ్గుపాటి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు.ఎమ్మెల్యేతో పాటు ఆయన సతీమణి శ్రీలక్ష్మి,కుమార్తె ఆశ్రిత ఓటు వేశారు.వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కూడా సదరు పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకుని ఓటింగ్ సరళిని స్వయంగా పరిశీలించారు.తన ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పలు డివిజన్లలో ముమ్మరంగా పర్యటించారు.పలు



ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, ఓటింగ్ జరుగుతున్న తీరును,ఓటర్లకు కల్పించిన సదుపాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మీడియా మాట్లాడుతూ గత 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో నాటి పాలకుల హయాంలో నగరంలో ఎంతో దౌర్జన్యపూరితంగా, భయానకంగా మరియు అప్రజాస్వామికంగా ఎన్నికలు జరిగాయని గుర్తు చేశారు.నాడు ప్రజలను,విపక్షాలను భయభ్రాంతులకు గురిచేసి దాదాపు 85 శాతం స్థానాలను దౌర్జన్యంగా ఏకగ్రీవం చేసుకున్నారని మండిపడ్డారు.కానీ,తమ కూటమి ప్రభుత్వంలో అలాంటి దౌర్జన్యాలు,బెదిరింపుల సంస్కృతికి తావులేదని స్పష్టం చేశారు.నగరంలోని 62 డివిజన్లలో ఎక్కడా చిన్న అలజడి కూడా లేకుండా అత్యంత ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగిందన్నారు.రాష్ట్రంలో ఎన్నికలను సంపూర్ణంగా ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించాలనేదే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు దృఢ సంకల్పమ న్నారు. అందుకనుగుణంగానే జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ నిష్పక్షపాతంగా విధులను నిర్వహిస్తోందని తెలిపారు.నగర ప్రజలందరూ ఎలాంటి భయాలు,సంకోచాలు లేకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.నగరంలో కూటమి ప్రభుత్వం హయాంలో జరుగుతున్న వాస్తవ ప్రగతిని,అభివృద్ధిని చూసి ప్రజలంతా పట్టం కట్టబోతున్నారని,కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు.

జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటన..

: కేంద్ర కరువు బృందంలో వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిన్మయ్ గోట్మారే గారు టీమ్ లీడర్ గా, సభ్యులు నలుగురు, రాష్ట్ర నోడల్ అధికారి వ్యవసాయ డైరెక్టర్ మనజీర్ జీలానీ సమూన్, జిల్లా పర్యటన..

: జిల్లాలో క్షేత్రస్థాయిలో కరువు పరిస్థితులను పరిశీలన చేయనున్న కేంద్ర కరువు బృందం..

: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

అంకుశం న్యూస్అనంతపురం, నవంబర్ 01 : నవంబర్ 02వ తేదీన సోమవారం అనంతపురం జిల్లాలో కేంద్ర కరువు బృందం (అంతర్-మంత్రిత్వ శాఖల కేంద్ర బృందం. ×త్వతీ-వీఅఅఱర్వతీఱ్ఱశ్రీ జవత్తీఱ్ఱశ్రీ ఎఱ్ఱఎ. ×వీజు) పర్యటించనుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. కేంద్ర కరువు బృందం జిల్లాలో క్షేత్రస్థాయిలో కరువు పరిస్థితులను పరిశీలన చేస్తారని తెలిపారు.

కేంద్ర కరువు బృందం మినిట్ టు మినిట్ పర్యటన వివరాలు :

సోమవారం కేంద్ర కరువు బృందం (×త్వతీ-వీఅఅఱర్వతీఱ్ఱశ్రీ జవత్తీఱ్ఱశ్రీ ఎఱ్ఱఎ. ×వీజు) జిల్లాలో పలు ప్రాంతాల్లో కరువు పరిస్థితులను పరిశీలన చేయనున్నారు. ముందుగా ఆదివారం అనంతపురం జిల్లా కేంద్రానికి కేంద్ర కరువు బృందం చేరుకోనుంది. 2వ తేదీన ఉదయం 10:30 గంటల నుంచి 12:00 గంటల వరకు అనంతపురం కలెక్టరేట్ లో ఉమ్మడి అనంతపురం మరియు ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన కరువు బృందం సభ్యులకు ప్రిన్సిపల్ సెక్రటరీ / డైరెక్టర్, రెవెన్యూ (ణవీ) మరియు ఫోటో ఎగ్జిబిషన్ పై వారి బ్రీఫింగ్ ఇవ్వడం జరుగుతుంది. అనంతరం మధ్యాహ్నం 12:00 గంటల 12:30 గంటల వరకు ఆత్మకూరు మండలంలోని పంపనూరు గ్రామానికి వెళ్లి 12:30 నుంచి మధ్యాహ్నం



01:15 వరకు పంపనూరు గ్రామంలో కరువుతో దెబ్బతిన్న ఆముదం గింజల పంట, కందిపప్పు, పెసరపప్పు పంటల క్షేత్ర సందర్శన, అక్కడే రైతు సేవా కేంద్రం వద్ద రైతులతో ఇంటరాక్షన్, ఎదీ+=ూవీ+ కూలీలతో ఇంటరాక్ట్, అంగన్వాడి కేంద్రం సందర్శన చేయనున్నారు. తదనంతరం ఆత్మకూరులోని ూూజూకు వెళ్లి అక్కడ 01:25 నుంచి 01:45 గంటల వరకు పశుపోషకులతో పశుగ్రాసం స్థితి మరియు పశువుల మేత గురించి సంభాషిస్తారు. ఆ తరువాత కళ్యాణదుర్గం ఆర్ఓబికి చేరుకుంటారు. అనంతరం 03:15 నుంచి 03:45 గంటల వరకు కళ్యాణదుర్గంలోని ూూణణజఖీూ (ూూ డెయిరీ) వద్ద లోతైన భూగర్భ జలమట్టం రీడింగ్ పరిశీలన చేస్తారు. తదనంతరం అక్కడి నుంచి కంబదూరు మండలం ములకనూరు గ్రామానికి వెళ్లి సాయంత్రం 04:00 నుంచి 04:30 గంటల వరకు వ్యవసాయం మరియు హార్టికల్చర్ పరిధిలో ములకనూరు గ్రామంలో కరువుతో దెబ్బతిన్న కంది, టమాటా పంటలను సందర్శించి, రైతులతో క్షేత్రస్థాయిలో సంభాషిస్తారు. ఆ తర్వాత కేంద్ర కరువు బృందం అక్కడ నుంచి బయలుదేరి అనంతపురం చేరుకుంటారు. కేంద్ర కరువు బృందంలో వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిన్మయ్ గోట్మారే గారు టీమ్ లీడర్ గా, సభ్యులుగా మహాలనోబిస్ జాతీయ పంట అంచనా కేంద్రం (వీచీజఖీజ) (వ్యవసాయ మరియు కుటుంబ సంక్షేమ శాఖ) సహాయ సంచాలకులు ప్రభా కాంతి, గ్రామీణ శాఖ అండర్ సెక్రటరీ వినోద్ సమంత్, వ్యయ విభాగం డిప్యూటీ డైరెక్టర్ పంకజ్ పహాడియా, ఆంధ్రప్రదేశ్ పర్యవేక్షణ ఉ మూల్యాంకన డైరెక్టరేట్ డైరెక్టర్ ఎన్.వి.సతీష్ సీమకుర్తి, రాష్ట్ర నోడల్ అధికారి వ్యవసాయ డైరెక్టర్ మనజీర్ జీలానీ సమూన్, ×ూూ గారు పర్యటించనున్నారు. కేంద్ర కరువు బృందం జిల్లా పర్యటన కోసం అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

రాష్ట్రానికి పొంచి ఉన్న మరో తుఫాను ముప్పు

-మొదటిపేజీ తరువాయి

వెల్లడించారు. తుఫాన్ కారణంగా నవంబర్ 2న దక్షిణ, మధ్య కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, అక్కడక్కడ అతి భారీ వర్షాలు... అలాగే, నవంబర్ 3, 4 తేదీల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. అత్యంత భారీ వర్షాల అంచనా ఉన్న 20 మండలాల్లో ఏలూరు జిల్లాలో 9, కృష్ణా జిల్లాలో 5, ఎన్టీఆర్ జిల్లాలో 5, బాపట్ల జిల్లాలో ఒకటి ఉన్నాయన్నారు. నవంబర్ 3న జిల్లాల వారీగా అంచనా వేసిన సగటు వర్షపాతం వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఏలూరు జిల్లాలో సుమారు 179 మిల్లీమీటర్లు, కృష్ణా జిల్లాలో 163 మి.మీ., ఎన్టీఆర్ జిల్లాలో 161 మి.మీ., పశ్చిమ గోదావరి జిల్లాలో 147 మి.మీ., గుంటూరు జిల్లాలో 119 మి.మీ., బాపట్ల జిల్లాలో 104 మి.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో బుడమేరు దగ్గర నవంబర్ 3న సుమారు 32,500 క్యూసెక్కుల ప్రవాహం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఎర్రకాల్వ, గోనెలవాగు, జల్లేరు, పంపా తదితర జలాశయాల్లో కూడా భారీ వరద వచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రికి వివరించారు. తుఫాను ప్రభావంతో బలమైన గాలులు వీచడం వల్ల 12 జిల్లాల్లో సుమారు 12,102 నుంచి 15,128 విద్యుత్ స్తంభాలు దెబ్బతినే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు అవసరమైన మానవ వనరులు, పరికరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి అవసరమైన సిబ్బందిని, సామగ్రిని ముందుగానే ప్రభావిత ప్రాంతాలకు తరలించి అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ స్తంభాలు పడిపోయిన సందర్భాల్లో ఎన్ని గంటల్లో పునరుద్ధరణ చేపట్టగలుగుతాం, ఎప్పటిలోగా విద్యుత్ సరఫరా అందించగలుగుతామనే విషయంపై స్పష్టమైన కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమాచారాన్ని ప్రజలకు కూడా తెలియజేసే పరిస్థితి ఉండాలని సూచించారు.

నవంబర్ 8న శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం

-మొదటిపేజీ తరువాయి

దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

ఆర్జిత సేవలు రద్దు

దీపావళి ఆస్థానం కారణంగా నవంబర్ 8న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.

ప్రశాంతంగా పోలింగ్.. ఫిర్యాదులపై తక్షణ చర్యలు

-మొదటిపేజీ తరువాయి

మీడియా సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని, పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, డీఐజీలు, ఎన్నికల పరిశీలకులతో ఇప్పటికే సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు నుంచి ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు, వినతులు అందాయని తెలిపారు. ఆయా ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, కమిషనర్లతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. పోలింగ్ సరళి, ఫిర్యాదులు, హింసాత్మక ఘటనలపై నంద్యాల, కడప, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో సుమారు 45 నిమిషాల పాటు మాట్లాడినట్లు కమిషనర్ తెలిపారు. మెజారిటీ జిల్లాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్నట్లు కలెక్టర్లు నివేదించారని, కొన్ని జిల్లాల్లో స్వల్ప స్థాయిలో ఫిర్యాదులు అందినట్లు వివరించారని చెప్పారు. కొన్ని జిల్లాల్లో ఎలాంటి ఫిర్యాదులు, హింసాత్మక ఘటనలు నమోదు కాలేదని స్పష్టం చేశారు. విజయవాడలోని 55 వ వార్డులో సాంకేతిక, ఇతర కారణాలతో సుమారు రెండున్నర గంటల ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైన నేపథ్యంలో, ఓటర్లకు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించేందుకు పోలింగ్ సమయాన్ని సాయంత్రం 5 గంటల నుంచి 7.30 గంటల వరకు పొడిగించినట్లు అనిల్ చంద్ర పునేఠ తెలిపారు. పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని ఘటనలు జరిగినట్లు జిల్లా కలెక్టర్లు తమ దృష్టికి తీసుకొచ్చారని కమిషనర్ తెలిపారు. పోలింగ్ పూర్తయిన అనంతరం అందే ప్రిసైడింగ్ ఆఫీసర్ (పీవో) నివేదికలు, ఇతర ఆధారాలను పరిశీలించి, ఫిర్యాదుల్లో వాస్తవాలు ఉన్నట్లయితే నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లాల నుంచి అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం 48.03 శాతం పోలింగ్ నమోదైనట్లు కమిషనర్ వెల్లడించారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసిన అనంతరం పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రితో రిసెప్షన్ కేంద్రాలకు చేరుకుంటారని తెలిపారు. ఐజీ రాజకుమారి మాట్లాడుతూ.. పోలింగ్ సందర్భంగా సుమారు 40 ఘటనలు నమోదైనట్లు, 275 ఎఫ్ఐఆర్ లు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, నేరపూరిత అంశాలు ఉన్నట్లు గుర్తించిన కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు.

సీమలో కూటమి నేతల దూకుడు..

ఆందోళనలో వైసీపీ నాయకులు

(అంకుశం, బెంగళూరు, నవంబర్ 1):



రాయలసీమ జిల్లాలతో పాటు పల్నాడు జిల్లాలో అధికార పార్టీకి చెందిన కూటమి నేతలు దూకుడు పెంచి కొన్ని చోట్ల రిగ్గింగ్‌కు పాల్పడ్డారు. అడ్డొచ్చిన వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థులపై సైతం దాడులకు దిగి పోలింగ్ కేంద్రాల నుంచి బయటకు పంపారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో ఆ పార్టీకి చెందిన ఏజెంట్లను చాలా చోట్ల బయటకు పంపి ఏకపక్షంగా ఓట్లు వేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల మీడియా ప్రతినిధులపై కూడా దాడులు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా 92 పట్టణ స్థానిక సంస్థల్లో ఆదివారం పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల తీరును పర్యవేక్షించేందుకు 36,000కు పైగా పోలీసులు, డ్రోన్లు, సీసీటీవీలు అమర్చారు. మధ్యాహ్నం 1 గంటకు రాష్ట్రవ్యాప్త పోలింగ్ శాతం 37.13%గా నమోదైంది. పులివెందులలో 51.51% ఉంది. చిన్న పట్టణాల్లో (జమ్మలమడుగు, కనిగిరి, నగరి వంటివి) ఎక్కువ శాతం, పెద్ద నగరాల్లో (విశాఖపట్నం ?ణ27--28%) తక్కువగా ఉంది. పులివెందులలో జగన్ మోహన్ రెడ్డి ఓటు వేసిన తర్వాత రిటర్నింగ్ అధికారి కార్యాలయం ముందు ధర్నా చేశారు. 80 పోలింగ్ బూత్‌ల్లో 70లో తమ ఏజెంట్లను టీడీపీ కార్యకర్తలు బలవంతంగా బయటకు తోసేశారని, అధికార పత్రాలు చింపేశారని చెప్పారు. ఉదయం 4 గంటల నుంచే బూత్‌లను ఆక్రమించారని, ఓటర్లను అడ్డుకుని, మహిళలను బెదిరించి, ఓటర్ స్లిప్పులు లాగేసి తిరిగి పంపేశారని, దొంగ ఓట్లు వేశారని ఆరోపించారు. పోలీసులు టీడీపీకి అనుకూలంగా వ్యవహరించారని చెప్పారు. చైర్‌పర్సన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలమ్మపై దాడి, ఏజెంట్ సునంద చేతి ఎముక విరగడం వంటివి జరిగాయని చెప్పారు. మొత్తం పోలింగ్ రద్దు చేసి 80 బూత్‌ల్లోనూ రీపోలింగ్ జరపాలని డిమాండ్ చేశారు. కడప, జమ్మలమడుగు, చిత్తూరు, మాచర్ల, చిలకలూరిపేట, తాడిపత్రి, మదనపల్లి, చీమకుర్తి వంటి చోట్ల కూడా ఇలాంటి పరిస్థితులున్నాయని చెప్పారు. సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. ఇండియా టుడే రిపోర్టర్ బషీర్, కెమెరామెన్ విజయ్, ఎన్‌టీవీ సురేష్‌లపై దాడి జరిగి కెమెరాలు పాడయ్యాయి. టీఎన్ఎం రిపోర్టర్లను కూడా బూత్ దగ్గర నుంచి వెళ్లిపోమని హెచ్చరించారు. మరో వైపు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలే మీడియాపై దాడి చేశారని టీడీపీ ఎమ్మెల్సీ వర్ల రామయ్య ఆరోపించారు.

కుటుంబంతో సహా ఓటు హక్కువినియోగించు కున్న మంత్రి సుభాష్





పుర పోరులో ఎన్డీఏ కూటమిదే విజయం

పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించిన మంత్రి

అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరుగుతోంది - మంత్రి సుభాష్

పార్టీ ఆదేశాలే సుప్రీం.. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై సస్పెండ్ వేటు

కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 01: రామచంద్రపురం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి, కూటమిపార్టీ సీనియర్ నేత వాసంశెట్టి సత్యం ఆదివారం తన ఓటు హక్కును కుటుంబ సభ్యులతో కలిపి రామచంద్రపురం పట్టణంలోని రత్నంపేట శ్రీ బాలగంగాధర్ తిలక్ ఎంపి ఎల్ ప్రైమరీ స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. అనంతరం పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. అన్ని పోలింగ్ కేంద్రాల్లో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేసిందని, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం తమ పార్టీ అభ్యర్థుల విజయానికి దోహద పడుతుందన్నారు.

రామచంద్రపురం మున్సిపాలిటీలో చైర్మన్ అభ్యర్థితో పాటు మొత్తం 32 వార్డుల్లో కూటమి పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్‌లో మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 35,728 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని,వీరిలో 18,540 మంది మహిళలు, 17,188 మంది పురుష ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 50 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. పట్టణవ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగుతోందని మంత్రి వెల్లడించారు.

న్యాయం గెలుస్తుంది.. అభివృద్ధి గెలుస్తుంది.. సంక్షేమం గెలుస్తుంది.. కూటమి ఐక్యత గెలుస్తుంది..అని మంత్రి సుభాష్ వ్యాఖ్యలు చేశారు. ఎన్డీఏ కూటమి ఐక్యమత్యంతో స్థానిక ఎన్నికలను ఎదుర్కొంటున్నామని వెల్లడించారు. వ్యక్తులు ముఖ్యం కాదు పార్టీయే ముఖ్యం పట్టణంలో గడి గోవింద్ అనే కార్యకర్తతో పాటు పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన కార్యకర్తలను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మంత్రి సుభాష్ ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల్లో మాదిరి 94% స్ట్రైక్ రేట్ దాటి విజయం సాధిస్తామని గేమ్ ఆ వ్యక్తం చేశారు. కూటమి సీనియర్ నేత వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణంలో మొత్తం 32 వార్డులు క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ విలువలకు కట్టుబడి అంతా ఐక్యంతో పని చేశామని, ఎన్డీఏ కూటమి పట్ల ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావు తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి జిల్లాలో జోరుగా కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్

పుట్టపర్తి 27వ వార్డులో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

సామాన్య ఓటరులా క్యూ లైన్‌లో నిలబడి ఓటు వేసిన కలెక్టర్ శ్యాంప్రసాద్







అంకుశం న్యూస్ పుట్టపర్తి, నవంబర్ 1: శ్రీ సత్యసాయి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఏ. శ్యామ్ ప్రసాద్ ఆదివారం పుట్టపర్తి మున్సిపాలిటీలోని 27వ వార్డులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సామాన్య ఓటరులా పోలింగ్ కేంద్రానికి చేరుకున్న కలెక్టర్ క్యూ లైన్‌లో నిలబడి తన వంతు వచ్చిన అనంతరం ఓటు వేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి ఎన్నికల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతమైన, స్వేచ్ఛాయుత వాతావరణంలో కొనసాగుతోందని తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములై ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు.

ఉరవకొండలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



అంకుశం న్యూస్ ఉరవకొండ నవంబర్ 1 : ఉరవకొండ పట్టణంలో నవంబరు 1 న ఆంధ్రరాష్ట్ర అవతరణ 70వ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు భాషా ప్రయుక్త భారతీయులు- పండితులు - మేధావులు -దేశభక్తులు - స్వాతంత్ర్య సమరయోధులు (మరియు) పొట్టి శ్రీరాములు ఆంధ్రద్యోమాన్ని శక్తియుక్తులా సంపూర్ణముగా కృషిచేసిన, ఆ మహనీయులు మనము స్మరించుకోవాలని సూచించారు.తెలుగు భాషా మాట్లాడే వాల్లందరికి ఒక ప్రత్యేక రాష్ట్రము వుండాలని మద్రాసు ప్రెసిడెన్సి నుండి విడిపోవాలని పోరాడారని కొనియాడారు. 1913 మే 20న బాపట్లలో సర్బయ్య నరసింహేశ్వరశర్మ ఆధ్యక్షతన జరిగిన సమగ్ర ఆంధ్ర మహాసభలో ప్రత్యేక, ఆంధ్రపై విస్తృతంగా చర్చజరిగింది. వెంకటప్పయ్య పంతులు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ప్రతిపాదనని బాపట్ల -ఆంధ్రద్యోమ సభలో ప్రవేశపెట్టగా ప్రభుత్వం మాత్రము రాష్ట్రము ఏర్పాటుదిశగా విశిష్ట ప్రకటన చేయలేదు. చివరకు 1952 డిసెంబరు 15న అర్ధరాత్రి పొట్టిశ్రీరాములు తన ఆశయ సాధనలో ప్రాణాలర్పించి, అమరజీవి అయ్యాడు. అగ్ర హటరీద్రులైన ప్రజలు హింసాత్మక ఛర్యలకు పాల్పడ్డారు, మద్రాసులో జరిగిన అంతిమ యాత్రలో నినాధాలతో ఆయన త్యాగరీతి కొనియాడారు. ఆ మహనీయుని త్యాగఫలమే నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూజీ కర్నూలు రాజధానిగా 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. గుంటూరులో హైకోర్టును ప్రారంభించి వికేంద్రికరణకు నాడు భీజము నాటారు. ఆంధ్ర రాష్ట్రము మొదటి ముఖ్యమంత్రిగా 11 జిల్లాలతో టంగటూరు ప్రకాశం పంతులు ఎన్నికయ్యారు. తెలుగు ప్రజలందరికి ఒకే రాష్ట్రములో వుండాలనే బలమైన ప్రజల కోరిక అనుగుణంగా 1956 నవంబరు 1న హైదరాబాదు రాజధానిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవము ఆవిర్భవించింది. నాటి నుంచి నేటివరకు నవంబరు 1న ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవముగా ఆంధ్రప్రదేశ్ నందు ప్రతియోటా జరుపుకొనుచున్నారని ఉక్కిసుల గోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సీనియర్ ఎలెక్ట్రిషన్ ఉక్కిసుల గోపాల్,జమీల్,వన్నూర్ సాబ్,పోసా రాము,కందూరి హేమాద్రి,కొంజేటి రామక్రిష్ణ, కొంజేటి సురేష్ బాబు,ఆకుల గురు ప్రసాద్,మల్లి,వలి తదితరులు పాల్గొన్నారు.

రోటరీ పురం లో వైకాపా మహిళల జోరుగా ప్రచారం

మహిళా సాధికారతే లక్ష్యం!



బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ నవంబర్ 1 రోటరీ పురం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. కొర్రపాడు-1 ఎంపీటీసీ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాచమల్ల నాగభూషణ ప్రచార కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, విద్య, ఆత్మగౌరవం కోసం అమలు చేసిన పలు పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం సాగించారు. మహిళల కోసం గతంలో అమలు చేసిన ముఖ్యమైన పథకాలలు అమ్మ ఒడి: పిల్లలను బడికి పంపే తల్లులకు ఆర్థిక సహాయం. వైఎస్సార్ ఆసరా: డ్వాక్రా మహిళా సంఘాల బ్యాంకు రుణ బకాయిలను నాలుగు విడతల్లో చెల్లించే పథకం. వైఎస్సార్ చేయూత: అర్హులైన 45--60 ఏళ్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు నాలుగేళ్లలో ?75,000 ఆర్థిక సహాయం. వైఎస్సార్ సున్నా వడ్డీ అర్హత కలిగిన స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ భారం తగ్గించే పథకం

ఇళ్ల పట్టాలు పేదల ఇళ్ల స్థలాల పట్టాలను మహిళల పేరుతో రిజిస్ట్రేషన్ చేసే విధానం

విద్యా దీవెన, వసతి దీవెన: అర్హులైన విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి సహాయం. మహిళల ఆర్థిక అభివృద్ధి, పిల్లల విద్య, కుటుంబాల సంక్షేమం వంటి అంశాలను ప్రస్తావిస్తూ ఓటర్లకు తెలియజేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటు ప్రజలను అభ్యర్థించారు. సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ సూచనలు, మార్గదర్శకత్వంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ప్రచారంలో పాల్గొన్న ప్రతి మహిళకు, నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు నాగా తెలిపారు.

వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్‌కు అనంతపురం, స్టేషన్లలో హాల్టింగ్‌కు ఆమోదం!


ఈ నెల 3వ తేదీ నుండి అనంతపురం, గుంతకల్లు రైల్వే స్టేషన్లలో ప్రారంభం కానున్న హాల్ట్



అంకుశం న్యూస్ అనంతపురం నంబర్ 1 అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రైల్వే సౌకర్యాలు కల్పించే దిశగా ఎంపీ శ్రీ అంబికా లక్ష్మీనారాయణ గారి కృషికి సానుకూల ఫలితం లభించింది. బెంగళూరు--ముంబై మధ్య నడిచే వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్‌కు అనంతపురం, గుంతకల్లు రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ సౌకర్యం కల్పించేందుకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. ఈ నెల 3వ తేదీ నుండి అనంతపురం, గుంతకల్లు రైల్వే స్టేషన్లలో హాల్ట్ ప్రారంభం కానుంది.అనంతపురం ప్రాంతానికి మెరుగైన రైల్వే అనుసంధానం కల్పించాలనే లక్ష్యంతో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గతంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ గారిని, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రివి. సోమన్న గారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో దక్షిణ భారతదేశంలోనే 1వ వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ అయిన బెంగళూరు--ముంబై వందే ఎక్స్‌ప్రెస్‌కు అనంతపురం, గుంతకల్లు స్టేషన్లలో హాల్టింగ్‌కు ఆమోదం లభించడం ఈ ప్రాంత ప్రయాణికులకు ప్రయోజనకరంగా నిలవనుంది. ముఖ్యంగా బెంగళూరు, ముంబై వంటి ప్రధాన నగరాలకు ప్రయాణించే వారికి మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. అనంతపురం ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని, బెంగళూరు--విజయవాడ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రతిపాదనను కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ గారు మరియు సహాయ మంత్రివి. సోమన్న గారికి సమర్పించగా, వారు సానుకులంగా స్పందించారని, త్వరలో ఆమోదం వస్తుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి, గౌరవ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి. సోమన్న రైల్వే బోర్డు అధికారులకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీని పరామర్శించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

అంకుశం న్యూస్ ఉరవకొండ నవంబర్ 1 :



రాప్తాడు మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని గోపిక అనే అమ్మాయిపై జరిగిన అత్యాయత్నంలో తోటి విద్యార్థినీ గోపికపై అత్యాయత్నం చేస్తున్న ఉన్మాది నుండి కాపాడే తరుణంలో లక్ష్మీ అనే అమ్మాయికి రంపం కాళ్లకు,చేతులకు గాయాలు అయిన బాధితురాలను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదివారం ఆసుపత్రిలో పరామర్శించారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు ప్రభుత్వ ఆసుపత్రిలోకి వెళ్లి ఆరో వార్డు చికిత్స పొందుతున్న లక్ష్మీని మరియు వారి తల్లిదండ్రులును పరామర్శించి,ఈ అమ్మాయిలుకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ తో ఫోన్లో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పద్మశ్రీ మందకృష్ణతో పాటు ఉరవకొండ ఇన్చార్జ్ గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కెంగేరి.ఎర్రిస్వామి,నియోజకవర్గం కన్వీనర్ బలరాం,ఉరవకొండ మండల అధ్యక్షుడు మీనుగ.ఎర్రిస్వామి పాల్గొన్నారు.

అనంతలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..

అంకుశం న్యూస్అనంతపురం, నవంబర్ 01 :

అనంతపురం జిల్లాఅనంతపురం నగరంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పరిశీలించారు. ఆదివారం నగరంలోని రామచంద్ర నగర్ లో ఉన్న సెయింట్ మేరీస్ స్కూల్ లో 5/1, 5/2, 5/3, 5/4 పోలింగ్ కేంద్రాలు, మారుతి నగర్ 3వ క్రాస్ లో ఉన్న క్రిస్టస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో 41/1, 41/2, 41/3, 41/4 పోలింగ్ కేంద్రాలను, మొదటి రోడ్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో ఉన్న 55/1, 55/2, 55/3, 55/4 పోలింగ్ కేంద్రాలను, 4వ రోడ్డులోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో ఉన్న 57/1, 57/2, 57/3, 57/4 పోలింగ్ కేంద్రాలలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ ఎలా జరుగుతుంది, ఇక్కడ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఎన్నికల అధికారులను, పోలీసులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకుని, పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో భాగంగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహణ



అంకుశం న్యూస్అనంతపురము, నవంబర్ 1: అనంతపురం జిల్లాలోబ్రిక్స్ (దీ=xజూ) సుస్థిర జీవనశైలి వారోత్సవాలు (నవంబర్ 1 నుండి 7 వరకు) నిర్వహణలో భాగంగా, 01.11.2026 తేదీన మై భారత్ (వీఎదీఫ్ట్లుతీఫ్) మరియు యువజన సర్వీసుల శాఖ/ఆన్ సెట్ , అనంతపురము వారి సంయుక్త ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో వివిధ అవగాహన మరియు సామాజిక భాగస్వామ్య కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి, పర్యావరణ పరిరక్షణ మరియు సామాజిక బాధ్యత పట్ల అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు యోగా కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించేందుకు శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సుస్థిర జీవనశైలి విధానాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ పరిరక్షణ, బాధ్యతాయుతమైన జీవన విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సేవల శాఖ సిబ్బంది, మై భారత్ ప్రతినిధులు మరియు సాంఘిక సంక్షేమ వసతి గృహ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు మరియు ప్రజల్లో పర్యావరణ బాధ్యత, ఆరోగ్యకరమైన అలవాట్లు, పరిసరాల పరిశుభ్రత మరియు సుస్థిర జీవనశైలి పట్ల అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని ఆన్ సెట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎన్. రవి శంకర్ రెడ్డి తెలిపారు.

కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బడిలో నెత్తుటి మరకలు!

చెడు దారిలో యువత.. నిద్రలేవని సమాజం..

బడుల్లో భద్రతపై తల్లిదండ్రులు, మేధావులు ఆందోళన

పాఠశాలల్లో కౌన్సిలింగ్ కేంద్రాలతోనే విద్యార్థులకు అభయం



రాప్తాడు అంకుశం న్యూస్ నవంబర్ 1 బడిలో నైతిక విలువలతో కూడిన విద్యాబోధన చేసి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాల్సిన పసిప్రాయంలో తరగతి గదిలోనే రక్తం చిందడం ప్రతీ ఒక్కరి హృదయాలను కలచివేస్తోంది. కంటికి రెప్పలా కాపాడుకుంటూ పాఠశాలకు పంపిన కన్నప్రేమను, ఆకతాయి రాక్షసత్వం అస్పత్రి పాలు చేయడమంటే మానవీయ కోణంలో బాధాకరమైన ఘటన మరొకటి లేదు.బడికి పోయిన బిడ్డ క్షేమంగా తిరిగి ఇంటికి వస్తుందో లేదోనని తల్లిదండ్రులు భయపడే పరిస్థితి రావడం సమాజ నైతిక పతనానికి నిదర్శనం. ఇలాంటి ఘాతుకాలు పునరావృతం కాకుండా పసిమనసులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అనంతపురం జిల్లా రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గోపిక అనే విద్యార్థినిపై తరగతి గదిలోనే జరిగిన రంపం బ్లేడ్ తో దాడి యావత్ సమాజాన్ని ఉలిక్కిపడేలా చేసింది. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం రూరల్ మండలం నాగలూరుకు చెందిన హేమంత్ అనే యువకుడు చేసిన ఈ అఘాయిత్యం ఒక్క రాప్తాడుకే పరిమితం కాదు. ఈ రోజుల్లో ఎక్కడో ఒకచోట విద్యాసంస్థల్లో, సమాజంలో ఇలాంటి దారుణాలు పునరావృతమవుతూనే ఉన్నాయి. అక్షరాలు దిద్దించాల్సిన పాఠశాలల్లో పసి మనసులు నేడు అభద్రతా భావానికి గురవుతుండటం తీవ్రంగా ఆలోచించాల్సిన విషయం.

మారుతున్న ధోరణులు – భద్రతపై కౌన్సిలింగ్ అవసరం

ఇలాంటి అఘాయిత్యాలు కేవలం ఒక వ్యక్తి ఆవేశం మాత్రమే కాదు, నేటి సమాజంలో వస్తున్న ప్రతికూల మార్పులకు అద్దం పడుతున్నాయి. మొబైల్ ఫోన్ల అతిగా వాడకం, హింసాత్మక ఆన్‌లైన్ ఆటలకు అలవాటు పడటంతో పిల్లల్లో సున్నితత్వం తగ్గిపోతోంది. విచక్షణ కోల్పోతుండటంతో చిన్న వయసులోనే నేరపూరిత ఆలోచనలు, క్షణికావేశాలు పెరిగిపోతున్నాయి.

తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం

ఉరుకుల పరుగుల జీవితంలో తల్లిదండ్రులు పిల్లలతో గడిపే సమయం తగ్గడంతో వారి మనసులోని భయాలను పంచుకునేవారు కరువవుతున్నారు. కొంతమంది తల్లిదండ్రులు సంపాదనపై, మరికొందరు పూట గడవక సంపాదనపై దృష్టి పెడుతూ పిల్లలతో గడపడానికి సమయం లేకుండా పోతోందని తెలుస్తుంది.

పాఠశాలల్లో భద్రతా కౌన్సిలింగ్

పాఠశాలల్లో కేవలం చదువే కాకుండా విద్యార్థులకు ఆత్మరక్షణ, తోటివారితో ఎలా ప్రవర్తించాలి అనే అంశాలపై నిరంతరం కౌన్సిలింగ్ ఇవ్వాలి. ఎలాంటి సమస్యలున్నా ఉపాధ్యాయులతో లేదా తల్లిదండ్రులతో స్నేహపూర్వకంగా పంచుకునే వాతావరణం కల్పించాలి. నైతిక విలువలు, క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి పాఠశాలలో కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినప్పుడే ఇలాంటి దారుణాలకు అడ్డుకట్ట పడుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

ధర్మవరం పట్టణంలో పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ



అంకుశం న్యూస్,ధర్మవరం,నవంబర్:01: ధర్మవరం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ 33,35వ వార్డులతో పాటు బీఎస్ఆర్ గూడ్స్ కొట్టాల,సంజయ్ నగర్,లోనుకోట మార్కెట్,కొత్తపేట,రామ్ నగర్ తదితర ప్రాంతాల్లోని 1,9,10,11,13,16,39, 45,46వ వార్డుల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు,పోలీసు బందోబస్తు,ఓటర్ల క్యూలైన్లను తనిఖీ చేశారు.పోలింగ్ కేంద్రాల సమీపంలో గుంపులుగా ఎవరూ ఉండకుండా జిల్లా ఎస్పీ స్వయంగా తరిమివేశారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశించారు.ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రమపద్ధతిలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని,క్యూలైన్లలో రద్దీ,అసౌకర్యం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల గుర్తింపు కార్డులను స్వయంగా ఎస్పీ పరిశీలించారు.ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే ఓటర్లు తమ ఇళ్లకు వెళ్లాలని,పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా ఉండరాదని సూచించారు.మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి పోలీసు అధికారి,సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ధర్మవరం పట్టణంలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ విస్తృతంగా పర్యవేక్షించారు.

మండపేట పురపాలక సంఘం పరిధిలో ఓటు హక్కువినియగించుకున్న అన్ని పార్టీల రాజకీయ నాయకులు,అభ్యర్థులు









తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మండపేట పురపాలక సంఘం నవంబర్ 01: మండపేట పురపాలక సంఘ ఎన్నికల నేపథ్యంలోరాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళఆయన భార్య విజయలక్ష్మి, పెద్ద అల్లుడు సురేష్,19వ వార్డులో కూటమి చైర్‌పర్సన్ అభ్యర్థి వేగుళ్ల అజయ్ కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైఎస్సార్‌సీపీ చైర్‌పర్సన్ అభ్యర్థి డాక్టర్ కాట్రావత్తు రాము 35వ వార్డులో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. 34వ వార్డులో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థి చెల్లూరి సూర్యకళ, 35వ వార్డు అభ్యర్థి మారిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు చెల్లూరి కుమార్ స్వామి, కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా, మాజీ కౌన్సిలర్ మొండి భవాని, మొండి మురళి, సూరంపూడి సత్యప్రసాద్ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు యారమాటి వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలోని లయోలా కళాశాల పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ కేశినేని శివనాథ్ దంపతులు

వీల్‌చైర్‌లో తల్లిని పోలింగ్ కేంద్రానికి తీసుకొచ్చి ఓటు వేయించిన ఎంపీ





అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 1 ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని పిలుపునిచ్చారు. విజయవాడలోని లయోలా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని ఆయన సతీమణి జానకీ లక్ష్మి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా తన తల్లిని వీల్‌చైర్‌పై పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి, ఆమెతో కూడా ఓటు వేయించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ విజయవాడ నగరంలో ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు అద్భుతమైన ఏర్పాట్లు చేశారని, ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించారని పేర్కొన్నారు.ముఖ్యంగా వృద్ధుల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద వీల్‌చైర్లను ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. వయోభారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పెద్దలు సైతం పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం సంతోషకరమని తెలిపారు.గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో నమోదైన ఓటింగ్ శాతానికి సమానంగా ప్రస్తుత ఎన్నికల్లో కూడా పోలింగ్ నమోదవుతుందని ఆశిస్తున్నట్లు ఎంపీ చిన్ని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఓటు హక్కు వినియోగం కీలకమని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చే అభ్యర్థులకే ఓటు వేయాలి

విజయవాడ నగర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీ చిన్ని పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలందరూ సహకరించాలని కోరారు.నగర అభివృద్ధికి కృషి చేసే, ప్రజల సమస్యలను పరిష్కరించే అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

యువత కూడా పెద్ద సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనాలి

ప్రస్తుతం పోలింగ్ కేంద్రాలకు వృద్ధులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారని, యువత కొంత ఆలస్యంగా పోలింగ్‌లో పాల్గొనే అవకాశం ఉందని ఎంపీ చిన్ని అన్నారు. పోలింగ్ కేంద్రాలు రద్దీగా లేని సమయంలోనే వృద్ధులు ముందుగా వచ్చి ఓటు వేయడం శుభపరిణామమని పేర్కొన్నారు.యువత కూడా తమ ఓటు హక్కును నిర్లక్ష్యం చేయకుండా, ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని కోరారు.సాయంత్రం 5 గంటలలోపు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ బాధ్యతాయుతంగా ఓటు వేసి, విజయవాడ అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు.

అనంత లోపోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ జగదీష్



అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం నవంబర్ 1 అనంతపురం పాతవూరులోని కస్తూరిబా నగరపాలక బాలికోన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ పి. జగదీష్ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు15వ వార్డులోని నగరపాలక సంస్థ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పోలింగ్ కేంద్రాన్ని కూడా తనిఖీ చేసిన ఎస్పీ జగదీష్ అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి సంఘటనలు జరగడానికి వీలులేదని పోలీస్ అధికారులతో అన్నారుపోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తును క్షేత్రస్థాయిలో పరిశీలన... సమీక్ష ఓటర్లు క్రమపద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకునేలా క్యూ లైన్ల నిర్వహణను పరిశీలించిన ఎస్పీ జగదీష్ పలు సూచనలు చేశారుక్యూ లైన్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలుఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశించారు


మేయర్ గా వంగవీటి రాధాకృష్ణ గెలుపు ఖాయం

సామాజికవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్



అంకుశం న్యూస్ విజయవాడ , నవంబర్ 1: విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల సందర్భంగా భవానిపురం అవుట్ ఏజెన్సీ సెంటర్‌లోని 33/4 పోలింగ్ బూత్‌లో ప్రముఖ సామాజిక వేత్త, సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ఆదివారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నగర వ్యాప్తంగా ఓటర్లు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నగర మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ కి ప్రజల నుండి లభిస్తున్న అపూర్వ మద్దతు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ప్రజలంతా రాధాకృష్ణ నాయకత్వానికి, నగర అభివృద్ధికి జై కొడుతూ పెద్ద ఎత్తున మద్దతు తెలిపినట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో అర్థమవుతోందని, మేయర్ గా వంగవీటి రాధాకృష్ణ ఘన విజయం సాధించడం ఖాయమని ఈ సందర్భంగా శ్రీనివాస్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

ధర్మవరం పట్టణంలో పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ



అంకుశం న్యూస్,ధర్మవరం,నవంబర్:01: ధర్మవరం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ 33,35వ వార్డులతో పాటు బీఎస్ఆర్ గూడ్స్ కొట్టాల,సంజయ్ నగర్,లోనుకోట మార్కెట్,కొత్తపేట,రామ్ నగర్ తదితర ప్రాంతాల్లోని 1,9,10,11,13,16,39, 45,46వ వార్డుల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు,పోలీసు బందోబస్తు,ఓటర్ల క్యూలైన్లను తనిఖీ చేశారు.పోలింగ్ కేంద్రాల సమీపంలో గుంపులుగా ఎవరూ ఉండకుండా జిల్లా ఎస్పీ స్వయంగా తరిమివేశారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశించారు.ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రమపద్ధతిలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని,క్యూలైన్లలో రద్దీ,అసౌకర్యం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల గుర్తింపు కార్డులను స్వయంగా ఎస్పీ పరిశీలించారు.ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే ఓటర్లు తమ ఇళ్లకు వెళ్లాలని,పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా ఉండరాదని సూచించారు.మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి పోలీసు అధికారి,సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ధర్మవరం పట్టణంలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ విస్తృతంగా పర్యవేక్షించారు.

విద్యార్థినిపై దాడి ఘటన తీవ్రంగా కలచివేసింది

--మాజీ ఆప్కాస్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

పోరుమామిళ్ల, నవంబర్ 01(అంకుశం పత్రిక): అనంతపురము జిల్లా రాప్తాడు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని గోపికపై శనివారం జరిగిన అమానుష దాడి ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని, కలచివేసిందని మాజీ ఆప్కాస్ బోర్డు మెంబర్, పోరుమామిళ్ల డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. తరగతి గదిలో వున్న విద్యార్థినిపై దుండగుడు అకస్మాత్తుగా దూసుకువచ్చి కలప కోసే పెట్రోల్ రంపంతో దాడి చేసి తీవ్రంగా గాయపరచడం హృదయ విదారకమని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని అన్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు, పోలీసుల అదుపులో వున్న నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని, పోలీస్ అధికారులను కోరారు. ఇలాంటి అనాగరిక ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి విజ్ఞప్తి చేశారు.

ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు-అడిషనల్ ఎస్పీ దేవరాజ్ పాటిల్





తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 01: మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని, ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అడిషనల్ ఎస్పీ దేవరాజ్ పాటిల్ సూచించారు. మండపేట పట్టణంలోని 72 పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని ఈస్ట్ జోన్ డీఎస్పీ బి. విద్యతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను సమీక్షించి, ఎన్నికల నిర్వహణకు చేపట్టిన పోలీసు భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ సూచనల మేరకు పట్టణంలో ఎన్నికలు సజావుగా జరిగేలా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. రూరల్, టౌన్ సీఐలు పి. దొరరాజు, వి. శ్రీనివాసరావు బందోబస్తు విధుల్లో నిమగ్నమై పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిర్దేశిత పరిమితులను దాటి అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లను కలవకుండా, ప్రలోభాలకు గురిచేయకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఓటర్లపై ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు తీసుకుంటూ ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు తావులేకుండా శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

అభివృద్ధి,సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

ఎంపీటీసీ అభ్యర్థి ఎర్రగుంట్ల నవనీత



అంకుశం న్యూస్ ఉరవకొండ నవంబర్ 1 : అభివృద్ధి,సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి బలపరిచిన ఎంపీటీసీ అభ్యర్థి ఎర్రగుంట్ల నవనీత పేర్కొన్నారు.ఆదివారం ఉరవకొండ మండలం ఇంద్రవతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి యర్రగుంట్ల నవనీత ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కలిసి తమ అభ్యర్థిత్వాన్ని తెలియజేస్తూ, ఎన్నికల ప్రచారంలో మమేకమయ్యారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.